


# మిడ్‌నైట్ ఛాన్సెస్

## ఎం.ఆర్.రాజీ

అమృతం కురిసిన రాత్రి– అనుభూతి అంబరాన్నంటిన రేయి... రావోయి... అనుకోని అతిథి... ఈ ఝాము నీ కౌగిలి నుంచి చేజార నీకు సుమీ!

## రావోయి... అనుకోని అతిథీ

కుక్కర్ విజిల్ వినిపిస్తోంది.

ధరణి సోఫాలో నుంచి లేచింది. మెల్లిగా గోడని ఆనుకొని, కిచెన్ వైపు అడుగులు వేస్తూ లెక్కేస్తోంది. ఒకటి... రెండు... మూడు... నాలుగు... అంటే స్టవ్ దగ్గరకి వచ్చేసిందన్న మాట. కిచెన్ ఫ్లాట్ ఫామ్ మీద చేయేసి మెల్లిగా తడుముతూ స్టవ్ కట్టేసింది. మళ్లీ వెనక్కి తిరిగి "ఫోర్... త్రీ... టూ... వన్..." అంటూ సోఫా దగ్గరకి వెళ్లింది.

సోఫాలో కూచోని తల వెనక్కి వాల్చి కళ్లు మూసుకుంది. ఆమె కళ్లు జ్ఞాపకాల అశ్రువు లను వర్షిస్తున్నాయి. "దేవుడూ... కళ్లు కనిపించకున్నా, కన్నీళ్లను ఎందుకయ్యా సృష్టించావు. ఆ కన్నీళ్లను ఈ కళ్లతో ఎలా చూడగలను" మౌనంగా రోధించిందామె మనసు.

ధరణి ఆలోచనల్లోకి తలవని తలంపుగా ధీరజ్ వచ్చేసాడు. ధీరజ్ ఎక్కడున్నాడు? ఓ నవ్వు ఆమె పెదవులపై మెరిసింది. అది నిర్లిప్తాన్ని సూచిస్తోంది.

తనిప్పుడు గుడ్డిది.

సంవత్సరం క్రితం తను అందర్లాంటి అమ్మాయి. నవ్వుతూ, తుళ్లుతూ, సరదాలతో, సంతోషాలతో ఎంతో హేపీగా ఉండేది. తనెక్కడుంటే అక్కడ సందడే సందడి. తన అల్లరి చూసే కదూ ధీరజ్ తన వెంట పడింది.

తన చిర్నవ్వు చూసే కదూ ధీరజ్ మురిసిపోయింది. "ధరణీ! నువ్వెంత అందంగా ఉంటావ్... చిన్ని కళ్లు, ఇంకా చిన్ని ముక్కు, నవ్వితే అందంగా విచ్చుకునే పెదాలూ... ముద్దొచ్చే కంఠం...

"ఆపండాపండి మహానుభావా... " అని తనంటే

'ఓ ముద్దిస్తే తప్ప ఆపనని' ఎంత అల్లరి చేసేవాడు.

ఏవీ... ఆ ముద్దు మురిపాలు ఏవీ...!

ఆ ముచ్చట్లు ఏవీ!

అన్నట్టు... ఇక్కడే... ఇక్కడే జారిపోయిన నా యవ్వనాన్ని వెత్తుక్కుంటున్నానన్నట్టు... ఆ రోజులూ... ఆ ముచ్చట్లూ...

* * *

ఇంకా పూర్తిగా తెల్లవారనే లేదు. లేలేత అందాలతో ప్రకృతి ఎంతో అందంగా ఉషోదయాన్ని ఆహ్వానిస్తుంటే... లేలేత అందాల అపరంజి బొమ్మ ధరణి స్కిప్పింగ్ చేస్తోంది. లంగా, పరికిణీతో ముద్దుగా, బొద్దుగా, బాపూ బొమ్మలా వుండే ధరణి స్కిప్పింగ్ చేస్తోంటే మరింత అందంగా కనిపిస్తోంది.

ఒక్కో అమ్మాయిలో ఒక్కో ప్రత్యేకత దేవుడు పెడతాడో, లేదో కానీ, ధరణిని పుట్టించేటపుడు మాత్రం అన్ని ప్రత్యేకతలూ ఒక్కదానికే పెట్టినట్టు వుంటుంది. నవ్వితే బుగ్గలు సొట్టలు పడి అందంగా మెరుస్తాయి. అలవోకగా కదిలితే వాలుజడ అలా గిర్రున తిరిగి ఆమె కంఠాన్ని చుట్టుకొని ఆమెను మరింత అందగత్తెని చేస్తోంది. అలా అలవోకగా పడుకుంటే, నడుము మీద అందమైన మడత, ఆ మడత ఒంపులో అంతకన్నా అందమైన పుట్టు మచ్చ... ధరణిలో ప్రత్యేకత ప్రతీ పార్ట్‌లోనూ కనిపిస్తోంది.

స్కిప్పింగ్ కంటిన్యూ చేస్తోంది.

"సిక్... సిక్స్ హండ్రెడ్... " అంటూ ఆగింది కాస్త ఆయాస పడిపోతూ.

అలాగే చూస్తుండి పోయాడు ధీరజ్.


ధరణి మొహమంతా స్వేదం అలుముకుంది అంత చలిలోనూ.

ఆ స్వేదాన్ని పెదవులతో అద్దాలన్న బలమైన కోరిక కలిగింది అతనికి.

ధీరజ్‌తో ధరణి పరిచయం వయసు ఆరు నెలలే, ధరణి స్నేహితురాలి పెళ్లిలో పరిచయమైన ధీరజ్ తరచూ ధరణి కోసం రావడం మామూలే.

వీళ్ల ప్రేమ వ్యవహారం తెలిసినా, పెద్దవాళ్లకి అభ్యంతరం లేకపోవడంతో, వీళ్లు ఫ్రీ (లవ్) బర్డ్స్ అయ్యారు.

"ఏయ్... ధరణీ... యిలా పరికిణీ బిగించి నువ్వు స్కిప్పింగ్ చేస్తుంటే ఎంత ముద్దొస్తున్నావో



తెలుసా... " అన్నాడు ధీరజ్.

ఓ చేయి నడుము మీద పెట్టి, మరో చేత్తో స్కిప్పింగ్ రోప్ పట్టుకొని స్టిల్లిచ్చింది ధరణి.

ముచ్చట పడిపోయాడు ధీరజ్.

* * *

"ధరణీ... "

"వింటున్నాను చెప్పు.. " అంది అతని తలమీద చేయేసి. మామిడి తోటలో ఓ చెట్టుకింద పద్మాసనం వేసుక్కూర్చుంది ధరణి. ధీరజ్ ఆమె ఒడిలో తలపెట్టి పడుకున్నాడు.

"నాకేం చెప్పాలనిపించడం లేదు. యిలాగే నీ నడుం చుట్టూ చేయేసి పడుకోవాలనిపిస్తుంది" సిన్సియర్‌గానే అన్నాడు ధీరజ్.

"పెళ్లయ్యాక కూడా అస్తమానం యిలాగే నా నడుం చుట్టూ చేయేసి పడుకుంటే, చచ్చే వరకూ పిల్లలు పుట్టరు... ఆ తర్వాత చేయాల్సిన పని ఒకటుంటుంది" అంది ధరణి అతని ముక్కును పట్టి ఆడిస్తూ.

ఆమె రిటార్ట్ అర్థమయ్యేసరికి ధీరజ్ మొహం ఎర్రబడింది.

"యూ... నాటీ... " అన్నాడు ఆమె నడుం ఒంపు మీద ముద్దుతో ముద్ర వేస్తూ... "

ధరణి మౌనంగా ఉండిపోయింది.

ధీరజ్‌ని చూస్తుంటే ముచ్చటేస్తుంది. ముద్దేస్తుంది.

"ధరణీ... ఇలా నీ ఒడిలో పడుకుంటే అమ్మ పొత్తిళ్లలోని భద్రతా భావం, నాన్న ఒడి వెచ్చదనం, భార్య ఒడి కమ్మదనం... వెరసి ప్రేమధనం...

"హోల్డాన్... హోల్డాన్... నీ తెలుగు సినిమా టాలెంటు వద్దు... "

"అంటే నేను నిన్నేదో కాకా పడుతున్నాననుకొంటున్నావా? ఊహూ... " అంటూ అతని తల మీదకి వంగి, అతని నుదుటి మీద చిన్నగా ముద్దు పెట్టుకుంది.

ఒక చిన్న స్పర్శ, ఒక్క చిన్న కన్‌సర్న్ ఫీలింగ్ చాలు... మనిషిని స్పందింప చేయడానికి.

* * *

"మేము రెడీ... నువ్వు రెడీయేనా?" ధరణి అడిగింది ధీరజ్‌ని. ధీరజ్ అప్పటికే అన్నీ కారులో సర్దాడు.

ధరణి వాళ్ల అమ్మ, నాన్నతో కలసి తిరుపతికి బయల్దేరారు కారులో. ధీరజ్ వాళ్ల వెనకే మరో కారులో బయల్దేరాడు. ధరణి కొద్దిసేపు తన కారులో, మరికొద్దిసేపు ధీరజ్ కారులో కూచుంటోంది. అదో ఆటయింది ఆమెకు.

ధరణిది పసిపిల్ల మనస్తత్వం.

అల్లరి కొంత, అణకువ యింకొంత, ఆకతాయి మరికొంత, అన్నీ కలిపితే అందమైన అద్భుతమైన అమ్మాయి ధరణి.

"ఏయ్...! ధీరజ్. ఆరో నెంబర్ మైలురాయి వచ్చింది. ఇప్పుడు డాడీ వాళ్ళ కారులో... నువ్వు మా కారును ఛేజ్ చేసి ముందుకు

వెళ్ళిపోవాలి... పదో నెంబర్ మైలురాయి దగ్గర కలుసుకుందాం... అప్పటి వరకూ... " అంటూ గభాలున అతని తలను తన గుండెల మీదికి లాక్కొని, అతని తలమీద ముద్దు పెట్టుకుని అక్కడ్నుంచి తుర్రుమంది.

* * *

కారు వెళ్తోంది.

"జాగ్రత్త... మలుపులున్నాయి." హెచ్చరిస్తోంది ధరణి తల్లి. అప్పటికే... ఆ...ల..స్య..మ...యిం...ది.. చిన్న మలుపు దగ్గర స్లిప్పయి... పక్కకు దొర్లుతూ... పెద్ద శబ్దం... ఆ తర్వాత కేకలు...

* * *

"మమ్మీ... డాడీ... " అరిచింది ధరణి.

ఆమె కేకలు ఆ హాలులోనే ప్రతిధ్వనించాయి. కారు ప్రమాదంలో ధరణి తల్లీ తండ్రీ చనిపోయారు. ధరణిని హాస్పిటల్‌లో చేర్పించారు ఆ దారిన వెళ్తోన్న వాళ్ళు. ప్రమాదంలో ధరణి కంటిచూపును కోల్పోయింది.

ఇది జరిగి సంవత్సరమైంది. డాక్టర్లు ఆమెకు చూపు తెప్పించడానికి శత విధాల ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అంధత్వాన్ని జయించే ప్రయత్నం చేయకపోయినా, అంధత్వం నుంచి వెలుగును సృష్టించుకునే ప్రయత్నంలో కొన్ని అలవాట్లు చేసుకుంది ధరణి. తను ఎవరి మీద ఆధారపడకూడదు.

కిచెన్‌కు వెళ్ళాలంటే ఎన్ని అడుగులు వేయాలి? బెడ్రూంలోకి ఎన్ని అడుగులు.. బాత్రూంలోకి ఎన్ని అడుగులు... యిలా... తనకు తానుగా పనులు చేసుకునే ప్రయత్నం...

అమ్మా నాన్నల మరణం నుంచి కోలుకున్నా, ధీరజ్ జాడ ఆమెను వేధిస్తోంది. తనకు ప్రమాదం జరిగాక ఎక్కడికి వెళ్ళాడు. బహుశ తను గుడ్డిదని తెలిసే... తనను కలవడం లేదా? తన కళ్ళంటే ఇష్టమనే అతను, తనకా కళ్ళు లేవనే... ఆమె మనసులో చిన్న కంపనం... ప్రకంపనమై... ఆమె వణకుతోంది. ఎందుకో ఆమె మనసు మాత్రం 'రావోయీ... అనుకోని అతిథి... ' అని కోరుకుంటుంది. తన అతిథి ధీరజ్... కానీ అతనొస్తాడని తను అనుకోవడం లేదు. కానీ ... కానీ... రావాలన్న కోరిక... అందుకే "రావోయీ... అనుకోని అతిథి... అంటూ...

సోఫాలో నుంచి లేచింది. ఎడమ వైపుకు తిరిగింది పది... పది అడుగులు వేసి బెడ్రూంను, మరో నాలుగు అడుగులు వేసి బెడ్‌ని చేరుకుంది.



## నీలమ్‌తో సల్మాన్‌ఖాన్ టైమ్ పాస్

ఈ మధ్య కేతన్ దేశాయ్ కొత్తగా మొదలు పెట్టిన సినిమా ముహూర్తానికి ఆ సినిమాలో నటిస్తున్న సంజయ్‌దత్, సల్మాన్ ఖాన్‌లతో పాటు మనీషా కొయిరాలా, కరిష్మా కపూర్, ఐశ్వర్యా రాయ్, టాబూ మొదలైన వారంతా హాజరై పోయారు. అయితే ఈ హడావుడి ఓ పక్క జరుగుతుండగా సల్మాన్ ఖాన్ మాత్రం తన నేస్తం నీలమ్‌తో బాగా టైమ్‌పాస్ చేశాడట.

ధరణి ఆలోచిస్తోంది. తనకు అది రాత్రీ, పగలూ తెలియదు.

టైమెంతయిందో తెలియదు. తనెందుకు బ్రతుకుతుందో తెలియదు.

బెడ్‌మెద అలాగే వాలిపోయింది.

టేప్‌లో నుంచి పాట వస్తోంది. "రావోయీ... అనుకోని అతిథీ" అంటూ... ఎందుకో ఆ పాట పదే పదే వినాలనిపించింది. ఎన్నిసార్లు రివైండ్ చేసిందో...

* * *

చిన్నగా అడుగుల శబ్దం...

చెవులు రిక్కించింది.

ఎవరిదో అడుగుల శబ్దం...

ఆ అడుగుల శబ్దం దగ్గరయింది.

"ఎవరూ... ఎవరది..."

ఓ ఆకారం తన దగ్గరికొచ్చినట్టు... కాదు... వచ్చేసింది.

ధరణి అరవబోయింది. అప్పటికే ఆమె దగ్గరకి వచ్చిన ఆ ఆకారం ధరణి పొట్టమీద తలపెట్టి తన పెదాలతో చిన్నగా ముద్దు పెట్టి, ఆమె నడుం ఒంపు మజిలీ చేరి, పుట్టుమచ్చ మీద ఓ ముద్ర వేసాడు పెదాలతో.

అచేతనావస్థలో నుంచి చేతనావస్థలోకి సుషుప్తిలో నుంచి సుమధుర వాస్తవంలోకి...

ఆనందం అర్ణవమైంది.

అనుభూతి అంబరమైంది.

వర్షం కురిసిన రాత్రి... వలపులు మొలకెత్తి చిగురించిన రాత్రి...

"ధీ... రూ... ధీ... ర.. జ్... యూ ఆర్ మై ధీరూ... "

ఆమె కంఠం వణుకుతోంది.

అతని కంఠం మంద్రంగా వినిపిస్తుంది.

ఆ కంఠంలో మార్దవం.

"నీకోసం ఎన్ని క్షణాలు... ఎన్ని నిముషాలు... ఎన్ని గంటలు...

మరెన్ని రోజులు ఆలోచిస్తూ అచేతనావస్థలో ఉండిపోయానో తెలుసా...

నువ్వున్నావన్న నా నమ్మకమే, నన్ను నీ దగ్గరకి చేర్చిందంటే నమ్ముతావా ప్రియనేస్తమా...

నువ్వు ప్రమాదానికి గురవ్వగానే, మీ అమ్మ, నాన్న మంటల్లో తగలబడిపోతూంటే, ఆ మంటల్లో నువ్వు చనిపోయావన్న భ్రమతో, షాక్‌తో, నిశ్చేష్టుడిని అయి, చేష్టలుడిగి, స్టీరింగ్ వదిలేసి, లోయలోకి పడిపోయి... కోమాలోకి వెళ్లిపోయా... డాక్టర్ మళ్లీ నాకు పునర్జన్మ ప్రసాదించేరు.

పదకొండు నెలల ముప్పయి రోజుల కోమా తర్వాత...

ఈరోజే కళ్లు తెరచి, నిన్ను వెతుకుతూ వచ్చి... నా ప్రియసఖీ... అతడామె హృదయభాగాన్ని చేరేడు. కనులు లేవని నీవు కలత పడవలదు... నా కనులు నీవిగా చేసుకొని చూడుము...

అతని మనసులో అంతర్గతంగా ఆ భావం. ఆమె హృదయంతో అతని పెదవులు ముచ్చట్లాడుకున్నాయి. విరహం తర్వాత సమాగమం అద్భుతంగానే వుంటుందిట. ఆ ప్రేమికులకు పెళ్లవ్వకపోయినా, తొలిరేయి అనుభూతి స్పర్శలోనే కలుగుతుందేమో...

ఆమె మౌనం ఆశ్చర్యమై, అబ్బురమై, సంభ్రమమై, సంతోషమై... అతని తలని చేరి, తన గుండెలకు హత్తుకుంటుంటే, అతని ఉద్వేగం ఆమె అణువణువునూ పరామర్శిస్తూ కన్నీటితో అభిషేకం చేస్తోంది.

అతను అలసి పోయాడు.

అప్పుడు విశ్రమించాడు... ఆమె వక్షద్వయాన్ని తల దిండుగా చేసుకొని.

* * *

వెన్నెల కురుస్తోంది.

ఆమె ఒడిలో తలపెట్టి, ఆమె నడుం ఒంపులో తల దాచుకొని, ఆమె నడుం చుట్టూ చేతులు వేసి, ఈ జన్మకిది చాలు ప్రియతమా... అనుకుంటూ వుంటే...

ఆమె పెదవులు మాత్రం మళ్లీ మళ్లీ హమ్ చేస్తున్నాయి... "రావోయీ... అనుకోని అతిథి.." అంటూ.

